# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 05-05-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
2. **కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈరోజు తెలంగాణ పర్యటించి పలు ప్రాజెక్టుల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.**
3. **ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి 11 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.**
4. **యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిన వేవ్స్ - 2025 సదస్సు నిన్నటితో ఘనంగా ముగిసింది.**
5. **ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.**

==========================

అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గంతో నిన్న ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలకు పాఠశాలల ప్రారంభానికి ముందే 15 వేల చొప్పున అందజేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. మే 18 నాటికి రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీల ఏర్పాటు పూర్తి చేస్తామని తెలిపారు. కడపలో 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని... మిగిలిన నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు.

--------------------------

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈరోజు తెలంగాణ పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో సుమారు 5 వేల 416 కోట్లతో చేపట్టిన 26 ప్రాజెక్టుల పనులకు సంబంధించిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని కాగజ్ నగర్, హైదరాబాద్‌లోని అంబర్ పేట్‌లో జరిగే కార్యక్రమాల్లో గడ్కరీ భూమిపూజ, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరాంఘర్- శంషాబాద్ మధ్యలో ఆరు లేన్ల రోడ్డు, అంబర్ పేట చే నంబర్ జంక్షన్ వద్ద నిర్మించిన ఫ్లై ఓవర్, బీహెచ్ఈఎల్ దగ్గర ఫ్లై ఓవర్ ను ప్రారంభిస్తారు. అలాగే, విజయవాడ హైవేపై బ్లాక్ స్పాట్ల తొలగింపు ప్రాజెక్టుతోపాటు మరికొన్నింటికి శంకుస్థాపన

చేస్తారని కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి  కిషన్‌రెడ్డి తెలియజేస్తూ...

...వాయిస్: 26   సెకన్లు...

---------------------------

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి 11 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. కాకినాడలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు 16 వందల 74 కోట్లు బకాయి పెట్టిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఖాతాలలోకి ధాన్యం కొను గోలు చేయగానే 24 గంటల లోపే నగదును జమ చేసామని మంత్రి తెలియజేస్తూ...

...వాయిస్: 37   సెకన్లు....

---------------------------

నాలుగు రోజుల పాటు కన్నుల పండువగా జరిగి .... యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిన భారత దేశ తొలి వరల్డ్ ఆడియో విజువల్ & ఎంటర్ టైన్ మెంట్ సమ్మిట్ ...   వేవ్స్ – 2025 సదస్సు నిన్న ముంబైలో ముగిసింది. తొంభై దేశాల నుండి పదివేల మందికి పైగా పాల్గొన్న ఈ సదస్సులో సృష్టికర్తలు ..., చిత్ర నిర్మాతలు కలిసి 13 వందల కోట్ల రూపాయలకు పైగా వ్యాపార ఒప్పందాలు చేసుకోవడం విశేషం.  శిఖరాగ్ర సమావేశంలో 77 దేశాల ప్రతినిధులు వేవ్స్ ప్రకటనను ఆమోదించారు.  సదస్సు సందర్భంగా   వివిధ దేశాల కళాకారులు నిర్వహించిన జానపద నృత్యాలు ...., యుద్ధ కళల ప్రదర్శనలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. వైవిధ్య భరితమైన భారత దేశ ప్రాచీన సాంస్కృతిక  వైభవాన్ని ప్రపంచ దృష్టికి తీసుకురావడంలో వేవ్స్ సదస్సు విజయవంతమైంది.

---------------------------

ముంబై వేదికగా జరిగిర వరల్డ్ ఆడియో  విజువల్ & ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ లో కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయమంత్రి డా. ఎల్ మురుగున్.. భారతదేశ మీడియా, వినోదరంగానికి సంబంధించి ఐదు నివేదికలను విడుదల చేశారు. క్రియేటర్ ఎకానమీ, కంటెంట్ ప్రొడక్షన్, లీగల్ ఫ్రేమ్ వర్క్, లైవ్ ఈవెంట్ ఇండస్ట్రీ, డేటా పాలసీకి సంబంధించి ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ నివేదికలను రూపొందించాయి. దీంతోపాటు భారతదేశంలో మీడియా, వినోదరంగాలకు సంబంధించిన గణాంకాలతో ఓ హ్యాండ్ బుక్ ను కూడా కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ విడుదల చేశారు. విధానాలు, వ్యూహాల రూపకల్పనపై నిర్ణయాలు తీసుకోవడానికి ఈ హ్యాండ్ బుక్ లోని గణాంకాలు ఎంతగానో ఉపయోగపడతాయి.

---------------------------

రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులను మూడేళ్లలో పూర్తిచేసేలా లక్ష్యం పెట్టుకున్నామని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలో వివిధ అభివృద్ధి పనులను ఆయన నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... ప్రస్తుతం రాజధాని పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.  పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే ఉపాధి అవకాశాలు లభించడంతో పాటూ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని మంత్రి పేర్కొన్నారు.

---------------------------

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని, ఆగిపోయిన కందమల్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో ఆయన నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత ప్రభుత్వం ఎస్ఎల్బీసీ, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేయలేదని.. పాలమూరు–రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమ ప్రాజెక్టులను పట్టించుకోలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి వివరిస్తూ...

..వాయిస్: 28 సెకన్లు....

---------------------------

ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు మార్క్సిజం సిద్ధాంత సృష్టికర్త, సామాజిక విప్లవవేత్త కార్ల్‌మార్క్స్ జయంతిని జరుపుకుంటున్నాం. 1818 మే 5వ తేదీన రష్యాలో జన్మించిన కార్ల్‌మార్క్స్ సామాజిక శాస్త్రాలను సరళమైన భాషలో రాసి మానవస్వేచ్ఛకు మార్క్సిజాన్ని అంకితం చేశారు. దస్ క్యాపిటల్, ద కమ్యూనిస్ట్ మేనిఫెస్టో గ్రంథాలను రాసిన మార్క్స్ హేయబద్ధమైన, దాపరికంలేని సమాజానికి నాంది పలికారు. మనిషి బాహ్యశక్తుల నియంత్రణలేని స్వేచ్ఛా జీవిగా వుండాలని నిరంతరం కృషి చేసిన కృషీవలుడు కార్ల్‌మార్క్స్. సమాజంలో పీడితులు, వెనుకబడ్డ వర్గాల కోసం కార్లమార్క్స్ వేసిన కమ్యూనిస్టు బాటలను స్మరించుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు ఈరోజు నివాళులర్పిస్తున్నారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... 30 సెకన్లు....

కాగా ..తెలంగాణలో రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

=====================